క్లుప్తంగా

దత్తాత్రేయస్వామికి విశేషపూజలు


పూజలందుకున్న స్వామివారు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం ప్రాంగణంలోని త్రిఫల వృక్షం కింద వెలసిన దత్తాత్రేయ స్వామికి గురువారం దేవస్థానం అధికారులు, అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ముందుగా మహాగణపతి పూజ జరిపించారు. అనంతరం దత్తాత్రేయస్వామికి అభిషేకాది, అర్చనలు చేసి ప్రసాద వితరణ గావించారు.

భక్తిశ్రద్ధలతో మౌలాలిస్వామి సరిగెత్తు


దివిటీల వెలుగులో మౌలాలిస్వామి సరిగెత్తు

పాములపాడు: మండల కేంద్రంలో గురువారం మౌలాలి స్వామి చిన్న సరిగెత్తును భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. భక్తులు దట్టీలు, పూలషేరాలు, కాయకర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. దివిటీల వెలుగులో డప్పు వాయిద్యాల మధ్య స్వామి వారి సవారి కన్నుల పండువగా జరిగింది. కుల మతాలకతీతంగా ప్రజలు పాల్గొని స్వామి వారి సరిగెత్తులో పాల్గొన్నారు.

మహానందిలో భక్తజన సందడి

మహానంది: శ్రావణమాసం, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సెలవు ఉండటంతో మహానందిలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి కామేశ్వరీదేవి, మహానందీశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు.

ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న సర్పంచ్, ఈఓ

వెలుగోడు: ఇటీవల మృతిచెందిన పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు సరోజమ్మ కూతురు పద్మావతికి సర్పంచ్ వేల్పుల జైపాల్, ఈఓ హరిలీల, పంచాయతీ పార్ట్ టైం ఉద్యోగులు కలిసి రూ.50 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకుడు గాదె రామాంజనేయులు, వైస్ ఎంపీపీ చికెన్ బాబు, ఎంపీటీసీ రాజేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ బాలవర్ధిరాజు పాల్గొన్నారు.

మహానంది ఎస్‌ఐగా ఎన్.రామ్ మోహన్‌రెడ్డి

మహానంది: మహానంది ఎస్‌ఐగా రామ్‌మోహన్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇన్‌చార్జ్ ఎస్‌ఐగా ఉన్న నాగార్జునరెడ్డి గోస్పాడులో ఉండగా గడివేములకు బదిలీ అయ్యారు. అందులో భాగంగా వెలుగోడు డీఓలో ఉన్న ఎన్.రామ్‌మోహన్‌రెడ్డిని మహానంది ఎస్‌ఐగా నియమించారు. త్వరలో ఆయన బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలిసింది.

విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు

శ్రీశైలంప్రాజెక్ట్: సున్నిపెంట గ్రామంలో విద్యుత్ అంతరాయమంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజు కనీసం మూడుసార్లైనా గంటల తరబడి విద్యుత్ కోత విధిస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. గతంలో స్విచ్‌యార్డ్‌లో ఫీడర్‌లు ఉండడంతో విద్యుత్ సరఫరా విభాగం ఉద్యోగులు సరఫరా నిలిచిపోయిన ప్రతిసారీ ఇబ్బంది పడేవారు. రెండేళ్ల క్రితం నూతన సబ్‌స్టేషన్ నిర్మించడంతో సమస్య పరిష్కారమైంది. కాగా మూడురోజుల క్రితం బ్రేకర్స్ ఫెయిల్ కావడంతో అంరాయం ఏర్పడిందని, గురువారం సీటీ పీటీ(విద్యుత్ సరఫరా చేసే లైన్ ఎక్విప్‌మెంట్ ఫెయిల్ అయ్యిందని అక్కడి సిబ్బంది చెబుతున్నారు. ఈ విషయమై ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులను సంప్రదించగా.. వారు స్పష్టమైన సమాధానం ఇవ్వడంలేదు.

ఉత్తమ సేవలకు పురస్కారం

శ్రీశైలం/మహానంది/వెలుగోడు/మిడుతూరు: శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల్లోని పలువురు అధికారులకు ఉత్తమ సేవా పురస్కారాలు దక్కాయి. శ్రీశైల దేవస్థానం పరిధిలోని వన్‌టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, కానిస్టేబుళ్లు రఘునాథ్, శివమహేందర్ రెడ్డి, బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భావన రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ కిరణ్‌కుమార్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, వెలుగోడు మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ సయ్యద్ ఉమర్, ఏపీపీ ఆసీఫ్ అలీఖాన్, మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తిరుపతి, ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సురేష్‌కుమార్ అందించిన సేవలను గుర్తిస్తూ జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

శ్రీశైలం నియోజకవర్గంలోని వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు అందంగా ముస్తాబయ్యాయి. గురువారం ఉదయమే అధికారులు, ప్రజాప్రతినిధులు వారివారి కార్యాలయాలకు చేరుకుని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వారం రోజులుగా ఏర్పాటు చేసిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. – ఆత్మకూరు



వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ ఆసియామారూఫ్


శ్రీశైలంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఆలయ ఈఓ డి.పెద్దిరాజు

● ఆత్మకూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రాజమోహన్ రెడ్డి, సయ్యద్‌మీర్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండల ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్డీఓ దాస్, డీఎస్పీ రామాంజి నాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు, తహసీల్దార్ రత్నరాధిక, వ్యవసాయాధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆసియామారుఫ్ వారివారి కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. బంగారు దుకాణాల అసోసియేషన్ కార్యాలయం, మదర్సా వద్ద మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు, అసోసియేషన్ అధ్యక్షులు రఫిద్, ఆర్టీసీ డిపో వద్ద డిపో మేనేజర్ మహేంద్రుడు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద విద్యాకమిటీ చైర్మన్ శివకుమార్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద కళాశాల ప్రిన్సిపాల్ విష్ణునాగవిజయ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు, బీజేపీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షభానా, సీపీఎం కార్యాలయంలో పార్టీ నాయకులు రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.


జాతీయజెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు


ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు


వెలుగోడులో జాతీయ జెండా ఎగుర వేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసగౌడ్

● శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థాన పరిపాలన భవన ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఈఓ డి.పెద్దిరాజు ఆవిష్కరించి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

● శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలంప్రాజెక్ట్‌లో డ్యాం ఎస్‌ఈ శ్రీరామచంద్రమూర్తి, ఐటీడీఏ ఏపీఓ సురేష్‌కుమార్, జెన్‌కో సీఈ కాంతారావు, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రంగయ్య, ఐటీఐ ప్రిన్సిపాల్ రవీంద్రబాబు, ప్రతిభా పాఠశాల ప్రిన్సిపాల్ కిశోర్‌బాబు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అమృత్ కుమార్, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఎ.జవహర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.హెస్సేన్‌బాషా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మారెన్న, హైస్కూల్ హెడ్‌మాస్టర్ ఈశ్వరీబాయి జాతీయ జెండాను ఎగురవేశారు.

వెలుగోడు: తహసీల్దార్ శ్రీనివాస గౌడ్, ఎస్‌ఐ భూపాలుడు, ఏఓ పవన్ కుమార్, ఎంపీపీ లాలం రమేష్, ఎంఈఓ బ్రహ్మం నాయక్, ఏఈ రవీంద్ర నాయక్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యా కమిటీ చైర్‌పర్సన్ సునీత, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వేల్పుల జైపాల్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పదో తరగతిలో 593 మార్కులు సాధించిన మోడల్ స్కూల్ విద్యార్థి కొండా సాయి చరణ్ కుటుంబ సభ్యులకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సునీత రూ.10,000 ప్రోత్సాహక బహుమతిని అందజేశారు.

మహానంది: మహానంది తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, దేవస్థానం ఏఈఓలు ఓంకారం వెంకటేశ్వరుడు, మధు, వేదపండితులు రవి శంకర అవధాని వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. బండిఆత్మకూరులో తహసీల్దార్ అల్‌ఫ్రెడ్, ఎంపీడీఓ వాసుదేవా గుప్తా, ఎంఈఓలు మోహన్‌రెడ్డి, యశోద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.


బండిఆత్మకూరులో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ అల్‌ఫ్రెడ్


ఆత్మకరూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండా వందనం సమర్పిస్తున్నఆర్డీఓ దాస్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం భక్తిభావం ఉప్పొంగింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్వేచ్ఛావాయువులు అందించిన స్వాతంత్ర్య సమర యోధుల గురించి అతిథులు విద్యార్థులకు వివరించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

– నందికొట్కూరు

ఉప్పొంగిన భక్తిభావం


పగిడ్యాలలో హర్ ఘర్ తిరంగా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినులు

నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఎమ్మెల్యే జయసూర్య, మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. మున్సిపాలిటీ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ శోభరాణి, ఎక్సైజ్ శాఖ సీఐ సీతారామిరెడ్డి, సబ్‌జైల్ సూపరిడెంట్ మల్లయ్య, వ్యవసాయ శాఖ ఏడీఏ విజయశేఖర్, ఆయా బ్యాంకు మేనేజర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.సునీత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠాల హెచ్‌ఎం సరస్వతి, ఎస్‌ఐ సురేష్‌బాబు తదితరులు తమ తమ కార్యాలయాల్లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల 2023– 24 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు 20 మంది తెలుగు సబ్జెక్ట్‌లో 90 మార్కులకు పైగా సాధించడంతో తెలుగు ఉపాధ్యాయిని ఇంద్రాని రూ.1,016 చొప్పున ప్రోత్సాహ బహుమతులు అందజేశారు.

మిడుతూరు: తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్‌ఐ జగన్ మోహన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్, ఎంఈఓ శ్రీనాథ్, ఏఓ పీరునాయక్, వార్డెన్ రవికుమార్ తమ కార్యాలయాల్లో త్రివర్ణపతాకం ఎగురవేశారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సచివాలయంలో సర్పంచ్ జయలక్ష్మమ్మ, వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్యామలమ్మ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. వేడుకల్లో ఎంపీడీఓ జీఎస్ఎస్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ షానవాజ్ పాల్గొన్నారు.

పగిడ్యాల: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శివరాముడు, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి, ఎంఈఓ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ పుల్యాల దివ్య, ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు కార్యాలయాల వద్ద మండల సమాఖ్య అధ్యక్షురాలు విజయమ్మ, పగిడ్యాల సచివాలయం వద్ద సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న జెండాను ఎగురవేశారు. వేడుకల్లో ఈఓఆర్డీ నాగేంద్రయ్య, ఎంఈఓ సుభాన్ పాల్గొన్నారు.


నందికొట్కూరు మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి

కొత్తపల్లి: మండలంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాల్లో ఎంపీడీఓ మేరి, ఎంపీపీ కుసుమలత, జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డిలు, తహసీల్దార్ ఉమారాణి, ఏపీఎం పుల్లయ్య, వైద్యులు దీపానాగవేణి, మహమ్మద్‌బేగ్, వైద్యాధికారి భువనేశ్వరి, జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐ బాబా ఫకృద్దీన్ పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు.

పాములపాడు: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభద్రమ్మ, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ సురేష్‌బాబు, హాస్పిటల్‌లో డాక్టర్ నాగలక్ష్మి, ఆయుర్వేద వైద్యశాలలో డాక్టర్ సావిత్రి, గ్రంథాలయంలో లైబ్రేరియన్ క్రిష్ణారెడ్డి, సచివాలయాల వద్ద సర్పంచులు, పాఠశాలల్లో ఎస్ఎంసీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండావిష్కరణ చేశారు. విద్యార్థులు దేశ భక్తి గేయాలు ఆలపించారు. కేజీబీవీలో విద్యార్థినులు ప్రదర్శించిన యోగాసనాలు అందరిని అలరించాయి.


నందికొట్కూరు మార్కెట్ యార్డు వద్ద జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య


జూపాడుబంగ్లాలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ-2 శ్రీనివాసులు

జూపాడుబంగ్లా: తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీపీ సువర్ణమ్మ, ఎస్‌ఐ లక్ష్మీనారాయణ, డాక్టర్ గంగాధర్, సొసైటీ మేనేజర్ వెంకటరమణ, ఏపీఓ అంబమ్మ, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, ప్రిన్సిపాల్ రమేష్, గ్రామాల్లోని సచివాలయాల వద్ద సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ భక్తిని చాటుకున్నారు.


జూపాడుబంగ్లా మోడల్ స్కూల్‌లో ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్యం


మిడుతూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ శ్రీనివాసులు


పగిడ్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జెండాను ఎగరవేస్తున్న ఎంపీపీ మండ్ల మల్లేశ్వరి


కొత్తపల్లిలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న తహసీల్దార్ ఉమారాణి


పాములపాడు తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ సుభద్రమ్మ


కేజీబీవీలో విద్యార్థినులు ప్రదర్శిస్తున్న యోగాసనాలు


వేంపెంటలో భరతమాతా వేషధారణలో విద్యార్థినితో క్రీడాకారులు, హెచ్‌ఎం


జూపాడుబంగ్లా తహసీల్దార్ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్‌నాయక్

నకిలీ విత్తనాలు అంటగట్టారని ఫిర్యాదు


మొక్కజొన్న విత్తనాల సంచిని చూపుతున్న రైతులు

జూపాడుబంగ్లా: నకిలీ విత్తనాలు అంటగట్టి తమను నట్టేట ముంచారని పారుమంచాల గ్రామానికి చెందిన రైతులు రఫి, ఖాదర్‌సాహెబ్, మాబుసాహెబ్, వడ్డెనారాయణ, వడ్డెరాజశేఖర్, చాకలిరాజు, వడ్డెరమేష్, బషీర్, వీరాపురం వెంకటేశ్వర్లు, మండడిసతీష్‌రెడ్డి, జగపతి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధిత రైతులు తెలిపిన వివరాలు.. నందికొట్కూరులోని రాయలసీమ ఏజెన్సీస్ వద్ద జూన్ 5 నుంచి 15వ తేదీ వరకు స్టార్–65 రకం మొక్కజొన్న విత్తనాలను రైతులు కొనుగోలు చేసి దాదాపు 100 ఎకరాల్లో సాగు చేశారు. పైరు ఏపుగా పెరిగినా కంకులు, దిగుబడి రాకపోవడంతో ఆందోళన చెంది మండల వ్యవసాయాధి కృష్ణారెడ్డి దృష్టికి ఫిర్యాదు చేశారు. ఆయన పైర్లను పరిశీలించారు. జిల్లా వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లి విచారణ చేయిస్తామని ఆయన రైతులకు తెలిపారు.

పొలాల్లో పాద ముద్రల కలకలం

● పులి పాద ముద్రలంటూ రైతులు ఆందోళన


పాదముద్రలను పరిశీలిస్తున్న ఆత్మకూరు ఎఫ్ఎస్ఓ జ్యోతి స్వరూప్


మొక్కజొన్న పొలంలో పాదముద్రలు

కొత్తపల్లి: మండలంలోని ఎదురుపాడు గ్రామ సమీపంలోని మొక్కజొన్న పొలాల్లో కొన్ని పాద ముద్రలు గురువారం కలకలం రేపాయి. ఎదురుపాడు గ్రామానికి చెందిన రైతు చంద్రగౌడ్ మొక్కజొన్న పొలంలో నీరు పెట్టేందుకు వెళ్లాడు. పొలంలో పులి పాద ముద్రలు ఉన్నాయంటూ సమీపంలోని రైతుల దృష్టికి, ఆ తర్వాత అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆత్మకూరు ఎఫ్ఎస్ఓ జ్యోతి స్వరూప్ ఘటనా స్థలానికి చేరుకొని డ్రోన్ కెమెరాలతో పాదముద్రల కోసం గాలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాదముద్రలను చూసి రైతులు ఆందోళన పడొద్దన్నారు. అవి పులి పాదముద్రలా? అడవి పిల్లి పాదముద్రలా? అనేది తేలాల్సి ఉందన్నారు. ప్రస్తుతం 10 ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశామని, 20 మంది సిబ్బందితో రాత్రి పొలాల్లో గాలింపు చర్యలు చేపడుతున్నామని, రైతులు భయపడొద్దని భరోసా ఇచ్చారు.

శుభకరం..వరలక్ష్మీ వ్రతం

● నేడు శ్రీశైల ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు
● విస్తృత ఏర్పాటు చేసిన దేవస్థానం


శ్రీశైల ఆలయం

శ్రీశైలంటెంపుల్: 'వర' అంటే శ్రేష్టమైనది అని అర్థం. ప్రతీ ఒక్కరూ వారివారి రంగాల్లో శ్రేష్టతను ఆశిస్తారు. ఆ విధమైన శ్రేష్టతను ప్రసాదించే దేవీ స్వరూపమే వరలక్ష్మి. కేవలం ధనం, ధాన్యం, కీర్తి తదితర భౌతిక సంపదలనే గాకుండా.. ఉత్సాహం, ఉల్లాసం, ఆనందం లాంటి మానసిక సంపదలను, ధ్యానశక్తి, యోగశక్తి, మోక్షం వంటి ఆధ్యాత్మిక సంపదలను కూడా వరలక్ష్మి అనుగ్రహిస్తుంది.

శ్రావణమాసంలో శుక్రవారం రోజున ఆచరించే వరలక్ష్మీ వ్రతానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ వ్రతాన్ని ఆచరించడం వలన లక్ష్మీదేవి కృపకు పాత్రులై ఐశ్వర్యంతో పాటు సకల శుభాలు కలుగుతాయని, మహిళలకు దీర్ఘకాల సమంగళీ భాగ్యం దక్కేలా దేవతలు దీవిస్తారని పురాణ కథనం. ఈ వ్రతాచరణ గురించి శివుడు స్వయంగా పార్వతీదేవికి చెప్పినట్లు స్కందపురాణం, భవిష్యోత్తర పురాణాలు చెబుతున్నాయి. వ్రతం ఆచరించడం వలన పార్వతీ దేవికి కుమారస్వామి జన్మించాడని చెబుతా రు. శ్రావణమాసంలో పౌర్ణమి ముందుగా వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే శ్రావణమాసంలో ఆచరించవచ్చు.

వరలక్ష్మీ వ్రతాచరణ ఇలా..

వ్రతం రోజున ఉదయాన్నే ముత్తయిదువులు మంగళస్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించాలి. పూజకు నిర్ణయించుకున్న స్థలంలో మండపాన్ని ఏర్పాటు చేయాలి. మధ్యలో కలశాన్ని నెలకొల్పి లక్ష్మీదేవి ముఖాన్ని తీర్చిదిద్దిన కొబ్బరికాయ దానిపై ఉంచాలి. అనంతరం లక్ష్మీదేవిని కలశంలోకి ఆహ్వానింపజేసి వ్రత విధానంతో పూజించాలి. వివిధ రకాల పిండివంటలు, పలు రకాల పండ్లను నివేదించాలి. ఈ వ్రతంలో తోరణ పూజ (తొమ్మిది పొరలు కలిగిన దారం) చేయాలి. పూజ ముగిశాక ఆ తోరణాన్ని కుడిచేతికి కట్టుకోవాలి. తరువాత ముత్తైదువులకు వాయనాన్ని ఇవ్వాలి. వాయనం అంటే రవిక, పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, గంధం మొదలైన మంగళద్రవ్యాలను, తమలపాకులు, వక్కలను చాటలో ఉంచి ముత్తైదువులకు ఇవ్వడం. శక్తిమేర ఒక్కరికి లేదా ముగ్గురు, ఐదు మంది ముత్తైదువులకు ఈ వాయనాన్ని ఇవ్వొచ్చు. సాయంత్రం ముత్తైదువులను పిలిచి, పేరంటం చేసి, పూలు, పండ్లు, తాంబూలంగా ఇవ్వాలి.

శ్రావణమాసం..శుభకరం

చాంద్రమానం ప్రకారం సంవత్సరంలో ఐదవ మాసం శ్రావణమాసం. ఈ మాసంలోని పౌర్ణమి నాడు చంద్రుడు శ్రవణ నక్షత్రానికి చేరువలో ఉండడం వలన శ్రావణమాసమనే పేరు వచ్చింది. శుభకార్యాలకు ఈ మాసం చాలా అనువైంది. అందుకే శ్రావణమాసానికి శుభమాసమనే పేరు కూడా ఉంది. ఈ నెలలో నోములు, వ్రతాలు, పండుగలతో ప్రతి ఇల్లు కళ కళలాడుతుంది. రుతువుల్లో మూడోదైన వర్ష రుతువు ఈ మాసంతోనే ప్రారంభమవుతుంది. దీంతో వ్యవసాయ పరంగా కూడా ఈ మాసానికి ప్రాధాన్యత ఉంది.

శ్రీశైలంలో సామూహిక వరలక్ష్మీ వ్రతానికి విస్తృత ఏర్పాట్లు

శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో శ్రావణమాస రెండవ శుక్రవారం నిర్వహించే వరలక్ష్మీవ్రతానికి దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. శ్రీశైలంలోని చంద్రవతి కళ్యాణ మండపంలో నిర్వహించే ఈ వ్రతంలో పాల్గొనే ప్రతి ముత్తైదువు కోసం వేర్వేరు కలశాలు నెలకొల్పి శాస్త్రోక్తంగా వ్రతాన్ని చేసుకోవడానికి ఏర్పాట్లు చేశారు. వ్రతంలో పాల్గొనే ముత్తైదువుల పేర్లు ముందుగా నమోదు చేసుకున్నారు. ఈ వ్రతంలో పాల్గొనే ముత్తైదువులందరికీ అమ్మవారి శేషవస్త్రాలు, జాకెట్ పీస్, పూలు, గాజులు, ప్రసాదం అందిస్తారు. వ్రతాచరణకు వీలుగా స్వామిఅమ్మవార్ల కైలాస కంకణాన్ని ధరింపజేస్తారు. వ్రతం అనంతరం శ్రీశైలప్రభ సంచికను అందిస్తారు. పూజాసామగ్రి మొత్తం దేవస్థానమే సమకూరుస్తుంది. వ్రతానంతరం ముత్తైదులందరికి స్వామిఅమ్మవార్ల దర్శనం, అన్నపూర్ణ భవనంలో భోజన సదుపాయం కల్పిస్తారు. అలాగే భక్తుల సౌకర్యార్థం దేవస్థానం రెండవ, నాల్గవ శుక్రవారం పరోక్ష ఆర్జితసేవగా వరలక్ష్మీవ్రతాన్ని నిర్వహిస్తుంది. ఆసక్తి ఉన్న భక్తులు ఆన్‌లైన్‌లో సేవా రుసుం చెల్లించి సేవలో పాల్గొనవచ్చు.